



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం
మార్చి 1, 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


# ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి?

**ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా భీకర దాడులు.. దద్దరిల్లుతున్న టెహ్రాన్, ఇతర నగరాలు**

- భారీగా క్షిపణులు, బాంబు దాడులు
- ఖమేనీ తదితరులే లక్ష్యంగా వేట
- పలువురు కీలక కమాండర్ల మృతి!
- స్కూలుపై దాడి, 85 మంది బలి
- మృతులు 200, క్షతగాత్రులు 700
- భారీగా ప్రతిదాడులకు దిగిన ఇరాన్
- ఇజ్రాయెల్‌పై క్షిపణులు, డ్రోన్ల వర్షం
- అమెరికా గల్ఫ్ స్థావరాలపై దాడులు
- బహ్రెయిన్, యూఏఈ, ఖతర్, సౌదీ సహా ఆరేడు దేశాల్లో పేలుళ్లు



దుబాయ్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించారని ప్రకటించారు. ఆయన ఖమేనీను "చరిత్రలో అత్యంత దుష్టులలో ఒకరు" అని పేర్కొన్నారు. ఇది "ఇరాన్ ప్రజలకు మాత్రమే కాదు అమెరికన్లకు, ప్రపంచంలోని అనేక దేశాల ప్రజలకు న్యాయం" జరిగిందని అన్నారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా శనివారంనాడు చేపట్టిన దాడుల్లో ఇరాన్ రక్షణ మంత్రి అమీర్ నాసిర్జాదే మృతి చెందినట్టు తెలుస్తోంది.

2లో



## వేట్లపాలెం ఘటనలో

# భారీ విస్ఫోటనం..

### 23 మంది సజీవ దహనం..

### 9 మందికి తీవ్ర గాయాలు

- ఆ సమయంలో మందు గుండు తయారీలో 30--40 మంది వరకు కూలీల నిమగ్నం
- చెవులు చిల్లులు పడేలా ఏకధాటిగా రెండు గంటలపాటు పేలుళ్లు
- 20--30 అడుగుల ఎత్తున ఎగిరిపడ్డ తలలు.. కాళ్లు.. చేతులు.. మొండేలు
- ఘటనా స్థలిని పరిశీలించిన సిఎం చంద్రబాబు.. మృతుల కుటుంబాలకు 20లక్షల చొప్పున సాయం
- క్షతగాత్రులకు ప్రభుత్వ ఆధ్వర్యంలో పూర్తి చికిత్స.. బాణాసంచా తయారీ కేంద్రాల్లో పక్కాగా నిబంధనలు
- పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశం



**కాకినాడ,ప్రభాత సూర్య :** కాకినాడ జిల్లా వేట్లపాలెంలో జరిగిన బాణసంచా పేలుడు ఘటనలో మృతుల సంఖ్య 21కు చేరింది. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. మరో 9మంది తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు.అయితే, వేట్లపాలెంలో బాణసంచా ప్రమాద స్థలిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వాహనంలో వేట్లపాలెం చేరుకున్నారు. బాణసంచా పేలుడు బాధిత కుటుంబాలను పరామర్శించారు.

2లో

## పేలుడు ఘటన తరవాత

# యజమాని పరార్

# భగభగలు.. వడగాలులు

- ఈ వేసవిలో అత్యధిక వేడిమి రోజులే ఉండే చాన్స్
- ఏప్రిల్ మొదటి వారం నుంచే 40 డిగ్రీలు
- దాటనున్న గరిష్ట ఉష్ణోగ్రతలు... మే నెలలో గరిష్టంగా
- 44 నుంచి 46 డిగ్రీ సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు

హైదరాబాద్: వేసవి భగభగలు తీవ్రమవుతున్నాయి. ప్రస్తుతం సాధారణ స్థితిలో నమోదు కావాల్సిన

2లో

## మదీనా బస్సు ప్రమాద మృతులకు అండ

- వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం
- 44మందికి 5 లక్షల చొప్పున సాయం అందచేత
- సచివాలయంలో బాధిత కటుఉంబాలకు నేరుగా చెక్కులు
- ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పిన సిఎం రేవంత్



**హైదరాబాద్,ప్రభాత సూర్య :**మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సీఎం రేవంత్‌రెడ్డి పరిహారం పంపిణీ చేశారు. 44 మంది మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం పంపిణీ చేశారు. గాయపడిన వారికి రూ.3 లక్షల చొప్పున సాయం అందజేశారు.

# భూదాన్ భూములు వ్యవహారంలో సంయమనం పాటించండి

### అర్హులైన పేదలను గుర్తించాల్సిందిగా కలెక్టర్‌కు ఆదేశం

- పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చి ప్రభుత్వం అండగా ఉంటుంది
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

హైదరాబాద్: ఖమ్మం జిల్లాలో భూదాన్ భూముల వ్యవహారంలో

2లో

# అది ముస్లిం లీగ్‌మావోయిస్టు కాంగ్రెస్

- కాంగ్రెస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ ఆగ్రహం
- రాజస్తాన్‌లో అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభం
- హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌కు శ్రీకారం

2లో

# రాష్ట్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్

- కింగ్ కోఠి ఆస్పత్రిలో ప్రారంభించిన మంత్రి దామోదర
- ఆడపిల్లలను క్యాన్సర్ బారినుంచి రక్షించే ప్రక్రియ
- తల్లిదండ్రులు ఇందుకు ముందుకు రావాలన్న మంత్రి దామోదర




## రేవంత్ రెడ్డి నిర్ణయంపై హరీశ్ రావు ప్రశంసలు

- శారదాపీఠంకు కేటాయించిన భూములు పీఠానికే చెందేలా సీఎం ఆదేశాలు
- ముఖ్యమంత్రి ఆదేశాలు శుభపరిణామమన్న ముఖ్యమంత్రి
- రేవంత్ రెడ్డికి అమ్మారు ఇప్పటికైనా సరైన బుద్ధి ప్రసాదించారన్న హరీశ్ రావు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఒక నిర్ణయంపై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు హర్షం వ్యక్తం

# విద్యార్థులు చిన్ననాటి నుంచే ప్రణాళిక బద్ధంగా చదివితే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

::: మండల విద్యాధికారి గురువారావు







చౌటుప్పల్ ఫిబ్రవరి 28 ( వార్త మిర్రర్ ) చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఐరా గ్లోబల్ స్కూల్ ద్వితీయ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. వివిధ అంశాలపై రూపొందించిన నృత్యాలు, దేశభక్తి గీతాలు, జానపద నృత్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ప్రతిభను తల్లిదండ్రులు, అతిథులు హర్షాతిరేకాలతో అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి పాల్గొని గురువా రావు మాట్లాడుతూ..విద్యార్థులు చిన్ననాటి నుంచే ప్రణాళిక బద్ధంగా చదివితే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని పేర్కొన్నారు. చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ అరుణ, కరస్పాండెంట్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థులలో పరిశోధన నైపుణ్యాలను పెంపొందించే వేదిక - డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

**విద్యార్థుల ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా సైన్స్ ఫెర్ - సర్పంచ్ ర్యాకలసంతోష- శ్రీనివాస్**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం పరిధిలోని తాజ్‌పూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సైన్స్ ఫేర్ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సైన్స్ ఫేర్‌లో విద్యార్థులు విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన పలు నమూనాలు, ప్రాజెక్టులు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష్–శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో ఇంత పెద్ద స్థాయిలో సైన్స్ ఫేర్ నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. విద్యార్థులు తమ ప్రాజెక్టుల గురించి స్పష్టంగా, ఆత్మవిశ్వాసంతో వివరించడం చాలా సంతోషాన్ని కలిగించిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం పరిశోధనా తత్వం పెరుగుతుందని తెలిపారు. అనంతరం డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ, తమ గ్రామంలో నిర్వహించిన ఈ సైన్స్ ఫేర్ ఇప్పటివరకు ఏ ప్రైవేట్ పాఠశాలలో కూడా ఈ స్థాయిలో జరగలేదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోవని, ఇక్కడి విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడుతున్నాయని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచుకొని తమ పిల్లలను ఇక్కడే చదివించాలని ఆయన సూచించారు. అయితే ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పూర్తి స్థాయిలో హాజరుకాకపోవడం పట్ల వారు అసహనం వ్యక్తం చేశారు. పిల్లల ప్రతిభను ప్రోత్సహించడానికి తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమని, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో హాజరవ్వాలని కోరారు. ఇంకా పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్న విషయం ప్రస్తావిస్తూ, త్వరలోనే ఆ కొరతను తీర్చేందుకు సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన ఎటువంటి సహాయం కావాలన్నా ముందుండి సహకరిస్తామని, వారి విద్యాభివృద్ధికి పూర్తి స్థాయిలో అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటేశ్వర్లు మరియు ఉపసర్పంచ్ వరిగంటి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి నరేందర్ నాయక్ మరియు వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, బొమ్మరపు లక్ష్మీ బాల్రాజ్, ఎస్.కె గాలిబియాకుబ్, ఎస్.కె హైమద్, వరిగంటి మానస నాగరాజు, గ్రామ ప్రజలు మరియు అగ్రికల్చర్ స్టూడెంట్ యాదాద్రి మెడికల్ కాలేజ్ డాక్టర్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించిన ఈ సైన్స్ ఫేర్ గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# కాప్రా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉగాది క్యాలెండర్

**సభ్యుడికి 60 లక్షల రూపాయల వ్యక్తిగత భీమా**

**ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఈఎస్ఐ చెల్లింపు**

**సభ్యులకు ఏటా రెండుసార్లు హెల్త్ చెకప్**

**టూవీలర్ ఇన్సూరెన్స్, హెల్మెంట్, రైన్ కోట్ అందజేత**

**క్లబ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు**



కాప్రా, వార్త మిర్రర్, ఫిబ్రవరి 28 : కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మెరుగు చంద్రమోహన్, ముత్యం ముఖేష్ గౌడ్, కోశాధికారి రామచంద్రమూర్తి ఆధ్వర్యంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. క్లబ్ సభ్యుల సంక్షేమం కోసం నిధులు సేకరణల భాగంగా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని క్యాలెండర్ ను ముద్రించేందుకు సభ్యుల ఆమోదం పొందారు. సమిష్టిగా కృషిచేసి సంక్షేమ ఫలాలను పొందాలని వారు సూచించారు. పలు కీలక అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. కాప్రా ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్ష కార్యదర్శులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్, కోశాధికారి రామచంద్రమూర్తి ( 489/2020 ) ఆధ్వర్యంలో ప్రతి సభ్యుడికి ఏటా 60 లక్షల రూపాయల వ్యక్తిగత బీమా పాలసీ, ప్రతినెల 450 రూపాయలు చొప్పున ఈఎస్ఐ చెల్లింపు, టు వీలర్ ఇన్సూరెన్స్, హెల్మెట్, రైన్ కోట్, వెహికల్ పొల్యూషన్ చెకప్, సంవత్సరంలో రెండు మార్లు 53 రకాల హెల్త్ చెకప్ లు, ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తామని తెలిపారు. శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని క్లబ్ సభ్యులందరికీ రెండు వేల నూట పదహారు రూపాయల నగదు పురస్కారాన్ని అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో ప్రతి సభ్యుడు తమ తమ అభిప్రాయాలు, సూచనలు తెలిపారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు ప్రకటించారు.





## ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ 2026లో ప్రతిభ కనబరిచిన - కుమారి సాన్వి సాగర్

**ఆల్ ఇండియా ర్యాంక్- 1393, గణిత శాస్త్రంలో 150/150 మార్కులు సాధించిన సాన్వి**

**సాన్వి సాగర్ సాధించిన అసాధారణ విజయానికి అభినందించిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు**

నల్లగొండ వార్త మిర్రర్ ప్రతినిధి : నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గోడుకొండ్ల (మాల్ టౌన్) గ్రామానికి చెందిన సందుపట్ల లక్ష్మణ్ సాగర్– ప్రేమలత దంపతుల ప్రథమ కుమార్తె సాన్వి సాగర్ ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ 2026లో అద్భుత ప్రతిభ కనబరిచింది, ఆల్ ఇండియా ర్యాంక్ 1393 సాధించి, ప్రత్యేకంగా గణిత శాస్త్రంలో 150/,150 పూర్తి మార్కులు సాధించిన సాన్విసాగర్, సాధించిన ఈ అసాధారణ విజయానికి తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, మరియు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ కుమారి సాన్వి సాగర్ భవిష్యత్తులో ఇలాగే ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామని సాన్విసాగర్ కు శుభాకాంక్షలు తెలిపారు



## బ్రాహ్మణపల్లి గ్రామంలో దళితుల భూమికి విద్యుత్ సౌకర్యం కల్పించాలి

**29 ఎకరాల దళిత భూములకు సాగునీటి సౌకర్యం కోసం విద్యుత్ సౌకర్యం**

**విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే బాలు నాయక్ వినతి పత్రం**

డిండి (గుండ్లపల్లి) ఫిబ్రవరి 28 వార్త మిర్రర్:: డిండి (గుండ్లపల్లి)మండలం ఎర్రగుంటపల్లి గ్రామపంచాయతీలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పాల్గొన్న సందర్భంలో బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంపిణీ చేసిన సర్వే నెంబర్ 63 లోని 29 ఎకరాల భూమిని 2006 సంవత్సరంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పంపిణీ చేసినప్పటికీ 29 ఎకరాల భూమిని సేద్యం చేసుకోవడానికి సాగునీటి సౌకర్యం కోసం ఎస్సీ కార్పొరేషన్ నిధుల నుండి వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ ట్రాన్స్ఫారాలను మంజూరు చేయాలని మాదిగ హక్కుల దండోరా జిల్లా ఇంచార్జ్ ముదిగొండ ఎల్లేష్ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ స్పందిస్తూ రైతులకు అవసరమైనవి కేటాయిస్తానంటూ ఆయన స్పందించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామ దళిత రైతులు తదితరులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భగభగలు.. వడగాలులు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: వేసవి భగభగలు తీవ్రమవుతున్నాయి. ప్రస్తుతం సాధారణ స్థితిలో నమోదు కావాల్సిన ఉష్ణోగ్రతలు ఒకట్రెండు డిగ్రీల సెల్సియస్ మేర అధికంగా నమోదవుతుండగా రానురాను తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా మార్చి నుంచి మే మధ్య కాలాన్ని వేసవి సీజన్‌గా పరిగణిస్తాం. ఈ ఏడాది వేసవి ఉష్ణోగ్రతలు ఫిబ్రవరి రెండో వారం నుంచే ప్రారంభమయ్యాయి. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో సాధారణం, అంతకంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదు కాగా ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో మాత్రం సాధారణం కంటే అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ ఏడాది వేసవి సీజన్‌లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. గతేడాది నవంబర్ నుంచి ఫిబ్రవరి మధ్యనున్న చలికాలంలో ఉష్ణోగ్రతలు భారీగా పతనం కావడం, ఎక్కువ రోజులు అత్యంత తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కావడం, దీనికితోడు చలి తీవ్రత కూడా అధికంగా ఉండగా ఈ ఏడాది వేసవిలో ఇదే తరహాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడం, వేడితో కూడుకున్న రోజులు ఎక్కువగా ఉండే అవకాశాలున్నట్లు నిపుణులు చెబుతున్నారు. రాష్ట్రంలో గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు ప్రస్తుతం సాధారణ స్థితిలోనే ఉన్నాయి. రానున్న మూడు రోజులు సాధారణ ఉష్ణోగ్రతలే నమోదవుతాయని వాతావరణ శాఖ చెబుతో



## కీ.శే ముగుదాల స్వామి గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన - నీళ్ల బ్రదర్స్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని- రమేష్ గౌడ్ తండ్రి మృతి చెందిన విషయం తెలుసుకున్న (నీళ్ల బ్రదర్స్ )నీళ్ల లింగస్వామి గౌడ్, నీళ్ల అశోక్ గౌడ్, నీళ్ల రమేష్ గౌడ్ చౌటుప్పల్ లోని మొగుదల రమేష్ గౌడ్ నివాసానికి వెళ్లి మోగుదాల స్వామి గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు



## సంస్థాన్ నారాయణపురం ప్రభుత్వ వైద్యశాలకు వీల్ చైర్ పంపిణీ - వృద్ధులకు ఆసరాగా నిలిచిన ఎండి రహీం షరీఫ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం మండ లం కేంద్రంలో ని ప్రభుత్వం వైద్య శాలకు వీల్ చైర్ పంపిణీ చేసిన మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే వృద్ధుల లోపలికి వెళ్ళటానికి ఇబ్బందులు పడుతు న్నారు అని తెలుసుకొని నావంతు సహాయంగా వీల్ చైర్ అందజేయ డం జరిగింది ఉన్నప్పుడు ప్రభుత్వ వైద్యశాలకు నా వంతు సేవ చేయ డానికి సిద్ధంగా ఉంటాను అని అ న్నారు ఈకార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ రవీనా, వైద్యశాల సిబ్బంది రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, బొంగు ముఖేష్, ఎండి యూసుప్ త దితరులు పాల్గొన్నారు



## ఉపాధి హామీ పనులపై క్షేత్రస్థాయి సమీక్ష - గ్రామ సర్పంచ్ రషీద్,ఉప సర్పంచ్ శ్రీనివాసులు

కల్వకుర్తి ఊర్కొండ ఫిబ్రవరి 28 వార్త మిర్రర్ ప్రతినిధి:- ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి కూలీకి పూర్తి స్థాయిలో పనిదినాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఊర్కొండ పేట గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్ , ఉప సర్పంచ్ శ్రీనివాసులు,అధికారులను కోరారు. శనివారం ఊర్కొండపేట గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .గ్రామంలోని పేద కూలీలకు ఉపాధి హామీ పథకం ఒక ఆసరాగా ఉంటుందని అన్నారు. అర్హులైన ప్రతి కూలీకి పనిదినాలు కల్పించడం తమ బాధ్యత అని స్పష్టం చేశారు.ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో, పనిస్థలాల్లో కూలీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి సదుపాయం, ప్రథమ చికిత్స కిట్లు, నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు.ఉపాధి హామీ నిధులను సమర్థవంతంగా వినియోగించి గ్రామాభివృద్ధికి కూలీలు సహకరించాలని కోరారు. మస్టర్ల నమోదు, వేతనాల చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇబ్రాహీం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమర చింతల శ్రీనివాసులు, ఉపాధి హామీ సిబ్బంది మరియు గ్రామ కూలీలు పాల్గొన్నారు



## ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో ప్రతిభ కనబరిచిన సాన్వి సాగర్ కు అభినందనల వెల్లువ

### అభినందనలు తెలిపిన శాంతినికేతన్ హై స్కూల్ ఉపాధ్యాయ బృందం

చింతపల్లి వార్త మిర్రర్ ప్రతినిధి

నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గోడుకొండ్ల గ్రామానికి చెందిన సందుపట్ల లక్ష్మణ్ సాగర్- ప్రేమలత దంపతుల ప్రధమ కుమార్తె సాన్విసాగర్ ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ ఎగ్జామ్ లో అద్భుత ప్రతిభ కనబరిచిన సాన్విసాగర్ ను అభినందించిన శాంతినికేతన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ బోడాసు శ్రీనివాస్ వారి ఉపాధ్యాయ బృందం చిన్నారిని అభినందిస్తూ గొప్ప లక్ష్యంతో ఉన్నత చదువులు చదివి ఊరికి, తల్లిదండ్రులకు, గురువులకు పేరు తీసుకురావాలని తెలిపారు

## నాగర్‌కర్నూల్ జిల్లాలోని కుమ్మెర జాతరలో రజకులపై జరిగిన దాడిని ఖండిద్దాం..

### రజక మేలుకో బండలకు కొట్టి ఉతక వలసింది మురికి బట్టలను కాదు - అగ్రకుల భావజాల అహంకారాన్ని



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

స్వతంత్ర భారతంలో అగ్రకులాల అహంకారానికి అవమానాల పాలైన ఘటనలు నేటికీ దేశంలో ఎక్కడో ఒకచోట జరుగుతునే ఉన్నాయి.ప్రస్తుతం నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రజకుల కులంలో పుట్టిన పసిబిడ్డను ఎడమకాలితో తన్ని చంపిన సంఘటన మానవత్వం ఉన్న ప్రతి వ్యక్తిని కలవర పెట్టింది.ఏడు ఎనిమిది దశాబ్దాల స్వతంత్ర దేశంలో రజకులు హిందువులుగా కాకుండాపోయారా,తరతరాలుగా దొరల ఘడీలలో మగ్గి వాని మురికి కంపు బట్టలు ఉతికి వాని చలి బువ్వతో జీవితం సాలించినం.వాని మైల బట్టలను మల్లెలుగా మార్చడానికి మట్టిలో నుండి సౌడును తీసి సాఖిరేవు కాడనే సగం జీవితం సాలించినం.దొరల బట్టల మూటల బరువు దొరే ఎరుగడు మేము ఎరిగినంతగా.చాకలి కులమంటే దొరలకు ఇంటి ఆడబిడ్డ అనుకున్నం ఎడమ కాలితో ఎక్కిరిస్తరని ఎన్నడు ఎరుగలే ? శ్రమను నమ్మి ఎట్టి చేసేటోలం,ఎర్రటి ఎండలో బట్టలు ఉతికేటోలం భక్తి శ్రద్ధలతో భగవంతుని దగ్గరకు పోతే దొరల ఎడమకాల్లకు మా పసిపిల్లల ప్రాణాలు పోతున్నయి.పుడితే హిందువుగా పుట్టాలి అని నినాదాలు ఇచ్చేవారు తరతరాలుగా శ్రమను నమ్మిన రజకులు యే మతవారో చెప్పాలి,మా రజకులు గుడిలోకి ఎందుకు వెళ్ళకుడదో చెప్పాలి.తోటి మనుషలను మనుషులుగా గుర్తించని సమాజం మత సమాజమా లేక స్వతంత్ర భారత సమాజమా.శ్రమను నమ్మినం స్వతంత్ర భారతంలో ఉన్నం ఆకలిని చంపుకొని ఆత్మగౌరవంతో బ్రతికితే అంటరాని వాళ్లమైయ్యాము శ్రమను దోచినోడు ఆత్మగౌరవంతో తలెత్తుకుని జీవిస్తున్నారు ఇది నేటి స్వతంత్ర భారతదేశం.మనిషిని మనిషిగా చూసే నూతన సమాజంకోసం మేము బండలకు కొట్టి ఉతక వలసింది మురికి బట్టలను కాదు అగ్రకుల భావజాల అహంకారాన్ని అని సగటు చైతన్య వంతమైన రజకుడు తెలుసుకోవాలి.ఈ దేశవాసులారా మనిషిని మనిషిగా చూసే ఒక చైతన్య వంతమైన ప్రపంచం కోసం, ప్రజలందరూ జీవించే హక్కులు కలిగే ఉండే భారత సమాజం ఉండాలని కోరుకుందాం. రాజరికపు వ్యవస్థ నుండి పుట్టిన భూస్వామ్య భావజాలానికి గోరి కడదాం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నాగర్‌కర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామంలో జరిగిన సంఘటనపై స్పందించి దోషులను చట్టప్రకారం శిక్షించాలి.పెట్టుబడికి "ప్రేమ"లుండవు,మానవత్వం లేని మనుషలకు "ప్రేమానురాగాలు" ఉండవు మొత్తంగా మానవ విలువలు రూపాయల్లోకి మార్చివేయబడిన ఆధునిక సమాజం ఇది.గుండమల్ల సత్యనారాయణ

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 28జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో సైన్స్ డే ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ జి శ్రీకాంత్, ల్యాబ్ టెక్నీషియన్ ఎం సంతోష్, ముఖ్య అతిథులుగా పాల్గొని డాక్టర్ శ్రీకాంత్ రిబ్బన్ కత్తిరించి సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించారు. విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాలైన వర్కింగ్ మోడల్స్ సందర్శించి వాటిని గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తయారుచేసిన కొన్ని ప్రాజెక్టులు ప్రస్తుత సమాజంలో అవగాహనకు ఎంతో ఉపయోగమని ప్రశంసించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జె తిరుపతిరావు మాట్లాడుతూ మనం ఈ సైన్స్ డే సివి రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భంగా జరుపుకుంటాము. విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రయోగాలు, వాటికి కావలిసిన సామగ్రి పాఠశాలలో ప్రత్యేకమైన ల్యాబ్ సౌకర్యం ఉండటం వారికి బోధించే విధానం విద్యార్థుల మేధ శక్తికి ఎంతో ఉపయోగపడింది అని, భవిషత్ లో సైన్స్ అనేధి చాలా కీలకం అనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మూఢనమ్మకాల గురించి, మన సోలార్ సిస్టం గురించి ప్రదర్శన రూపంలో తెలియజేశారు. ఈ రోజు జరిగిన ప్రయోగాలలో అధ్భుత మేధా శక్తి కనబర్చిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్, జె మాధవి, డైరెక్టర్ జె తిరుపతి రావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.



## యాదవ బిసి ఉద్యోగుల పదోన్నతుల్లో రిజర్వేషన్ల కోసం పార్లమెంట్‌లో చట్టం చేయాలి...

### రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ వినతి...

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 28


హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయంలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన దక్షిణ భారతదేశ యాదవ ప్లీనరీ సమావేశానికి హాజరైన రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య యాదవ్ కు యాదవ హక్కుల పోరాట సమితి ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర శాఖ పక్షాన రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ వినతి పత్రం సమర్పించారు. ఈ వినతిలో సభను ఉద్దేశించి వేల్పుల స్వామి యాదవ్ మాట్లాడుతూ యాదవ, బి.సి ఉద్యోగుల సమస్యల పరిష్కారించాలని, బి.సి, యాదవ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యసభలో ఈ అంశాన్ని ప్రస్తావించాలని, పార్లమెంట్‌లో చట్టం చేయడానికి కృషి చేయాలని, అలాగే యాదవ, బి.సి ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. ఈ సమావేశం లో పలువురు యాదవ సంఘ నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## మాదాపూర్ పోలీసులకు ఆరోగ్య పరీక్షా శిబిరం...

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షా శిబిరం నిర్వహించారు. డా. నవీన్ రెడ్డి మరియు వారి వైద్య బృందం చేపట్టిన ఈ శిబిరంలో రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, షుగర్ పరీక్ష, రక్తపోటు పరీక్ష, క్రియాటిన్ పరీక్షలు నిర్వహించారు. అదనంగా ఆరోగ్య సంరక్షణ, వ్యాధుల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించి కిడ్నీ ఆరోగ్యానికి సంబంధించిన క్రియాటినిన్, సీరమ్ స్థాయిల ప్రాముఖ్యతను వివరించారు. సిబ్బంది తగినంత నీరు తరచుగా తాగాలని, ఉప్పు వినియోగాన్ని తగ్గించాలని, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవాలని సూచించారు. అలాగే నియమిత వ్యాయామం, సమతుల ఆహారం, సరైన ఆహార నియంత్రణ పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.





## నీళ్ల లక్ష్మమ్మ గౌడ్ దశదిన కార్యక్రమానికి హాజరై నివాళులర్పించిన ఉప్పల లింగస్వామి, రాపర్తి సురేష్ గౌడ్, నీళ్ల శ్రీధర్ గౌడ్, అడ్వకేట్ రాపర్తి వెంకటేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన నీళ్ల నరసింహ గౌడ్ తల్లి కీ.శే నీళ్ల లక్ష్మమ్మ గౌడ్ దశదిన కార్యక్రమం రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, ప్రముఖ రియాల్టర్ నీళ్ల శ్రీధర్ గౌడ్, ప్రముఖ న్యాయవాది రాపర్తి వెంకటేష్ గౌడ్ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, వార్డ్ మెంబర్ పందుల యాదగిరి గౌడ్, నీళ్ల లింగస్వామి గౌడ్, రాసాల యాదయ్య, శ్రీధర్ రాజ్, బొమ్మ గోని రమేష్, గునిగంటి రాజు గౌడ్, నీళ్ల శ్రీశైలం గౌడ్, బద్దం యాదయ్య గౌడ్, పాశం రాములు తదితరులు పాల్గొన్నారు.



## ప్రగతిలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 28

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ప్రముఖ శాస్త్రవేత్త సర్ సి.వి రామన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు బాలె శేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం మన జీవితంలో కీలక పాత్ర పోషిస్తోందని, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచిస్తూ పరిశోధనాత్మక భావనలను పెంపొందించుకోవాలని సూచించారు. సర్ సి.వి. రామన్ చేసిన పరిశోధనలు భారతదేశానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవాన్ని తీసుకువచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు అయిత శ్రీలక్ష్మి, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు శ్వేత, ఇతర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థులు ప్రసంగాలతో ఆకట్టుకున్నారు.





## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 28

ఇటీవల ఉదయం వాకింగ్ చేస్తుండగా రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన చొప్పదండి నర్సయ్య కుటుంబాన్ని మాజీ మంత్రి జీవన్ రెడ్డి శనివారం పరామర్శించారు. మృతి పట్ల వివరాలు తెలుసుకొని మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్, నాయకులు తంగేళ్ల రమేష్, కొయ్యేడి మహిపాల్,దాసరి గంగాధర్, బొంగోని భూమా గౌడ్, కడకుంట్ల నరేష్,మున్ను, కొత్తపెల్లి గోపాల్, పొన్నం శ్రీకాంత్, ఎద్దండి లింగారెడ్డి, బత్తిని నాగరాజు, కాశవేణి రాజేష్, షాకీర్,మండ రమేష్, రాజీవ్,శివ,రాజారెడ్డి,హరీష్,సుదీర్, తదితరులు పాల్గొన్నారు.



### శ్రీ రామలింగేశ్వర ఆలయ ప్రహరీ గోడ విస్తరణ పనులు ప్రారంబించిన దేవాలయ కమిటీ చైర్మన్ ఎరుకల రాందాస్ గౌడ్, లే కమిటీ సభ్యులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతిదీ

చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలోని శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ గోడ విస్తరణ పనులను ప్రారంభించిన దేవాలయ కమిటీ చైర్మన్ ఎరుకుల రాందాస్ గౌడ్ మరియు పాలకవర్గం. ఈ సందర్భంగా దేవాలయ అధ్యక్షులు మాట్లాడుతూ దేవాలయ ప్రహరీ గోడ భక్తుల సౌకర్యార్థం కొరకు ముందుకు జరపడం కోసం భక్తిశ్రద్ధలతో ఈరోజు ఆలయ పూజారి కొండూరు నరసింహ శర్మ గారి ఆధ్వర్యంలో పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ తీగుళ్ల చంద్రయ్య, ఉపసర్పంచ్ గడ్డం సత్తయ్య, మరియు వార్డు సభ్యులు, దేవాలయ కమిటీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## ప్రశ్నించే తత్వంతోనే విజ్ఞాన వికాసం....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :

సైన్స్ డేను పురస్కరించుకొని సుందరయ్య విజ్ఞాన కేంద్రం గచ్చిబౌలి ఆధ్వర్యంలో ప్రభుత్వ సెకండరీ పాఠశాల మాదాపూర్‌లో సైన్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రావు వహించగా ముఖ్య అతిథిగా ఐసిఎఆర్-క్రిడా అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, సైన్స్ రైటర్ డాక్టర్ స్నేహ వర్గీస్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి సైన్స్ అవగాహన అవసరమని, ఆలోచనా శక్తిని పెంపొందించుకొని ప్రశ్నించడం అలవర్చుకోవాలని సూచించారు. శాస్త్రవేత్తలు తమ మేధస్సుతో సైన్స్ ద్వారా అనేక పరికరాలను కనుగొన్నారని, సి వి రామన్, ఐన్‌స్టీన్, మేడం క్యూరీ వంటి మహానుభావుల కృషిని ఉదాహరణగా వివరిం చారు. న్యూట్రాన్లు, పరమాణువులు, రసాయనాలు తదితర అంశాలపై విద్యార్థులతో చర్చిం చారు. ఎస్వికె బాధ్యులు అనిల్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్‌పై అవగాహన పెంచుకొని చైతన్యవంతులు కావాలని, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకొని వాస్తవాలను గ్రహించి మూఢనమ్మకాలను విడనాడాలని, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రతి సంవత్సరం సైన్స్ డే, బాలోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని లైబ్రరీ అందరికీ అందుబాటులో ఉందని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు శ్రీదర్ రెడ్డి, రోజా రాణి, మనోహర్, ఎస్వికె సిబ్బంది ప్రకాష్‌తో పాటు సుమారు 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

### మాదాపూర్ పోలీస్ సిబ్బందికి ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు....



మాదాపూర్ వార్త మిర్రర్ : శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమించే మాదాపూర్ పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మాదాపూర్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ తెలిపారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ ఆసుపత్రి వారి సౌజన్యంతో సిబ్బందికి ప్రత్యేక ఆరోగ్య పరీక్షా శిబిరాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ నవీన్ రెడ్డి నేతృత్వంలోని వైద్య బృందం ఈ శిబిరంలో పాల్గొని సిబ్బందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సూత్రాలను వివరించారు. ఈ శిబిరంలో భాగంగా సిబ్బందికి రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, షుగర్, రక్తపోటు, కిడ్నీ పనితీరును తెలిపే క్రియాటినిన్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారని పేర్కొన్నారు. పరీక్షల అనంతరం కిడ్నీ సంబంధిత వ్యాధుల నివారణపై నిర్వహించిన అవగాహన సదస్సులో డాక్టర్ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. రక్తంలో క్రియాటినిన్, సీరమ్ స్థాయిల ప్రాముఖ్యతను వివరించారు. కిడ్నీల ఆరోగ్యానికి ప్రతిరోజూ తగినంత నీరు త్రాగాలని, ఆహారంలో ఉప్పు వినియోగాన్ని గణనీయంగా తగ్గించాలని సూచించారు .ముఖ్యంగా రక్తంలో చక్కెర స్థాయిలను ఎప్పటికప్పుడు నియంత్రించుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను దూరం పెట్టవచ్చని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

# విశ్వశాంతి పాఠశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ డే

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 28



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో నేషనల్ సైన్స్ డే అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు అందరూ వివిధ రకాలైన ఎగ్జిబిట్స్ నీ తయారుచేసి వాటియొక్క వర్కింగ్ ప్రొసీజర్ ని చాలా అద్భుతంగా వివరించడం జరిగింది. ముఖ్యంగా న్యూటన్ మూడవ నియమం అనుసరించి పనిచేసే రాకెట్ లాంచ్ చూపరులను అత్యద్భుతంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ భారత శాస్త్రవేత్త, వైద్యుడు సర్ సి.వి. రామన్ కనుగొన్న 'రామన్ ఎఫెక్ట్' గౌరవార్థం ఫిబ్రవరి 28వ తేదీన భారతదేశం 'జాతీయ సైన్స్ దినోత్సవం' (నేషనల్ సైన్స్ డే ) జరుపుకుంటుంది. సైన్స్ మన జీవితాలపై చూపిన ప్రభావాన్ని గుర్తుచేసేందుకు ఈ నేషనల్ సైన్స్ డే జరుపుకుంటారు. 'రామన్ ఎఫెక్ట్' 1928 ఫిబ్రవరి 28వ తేదీన అమల్లోకి వచ్చింది. అందుకే ఈ చారిత్రాత్మక దినోత్సవాన్ని స్మరించుకునేందుకు ఈ రోజును పాటిస్తారు. విద్యార్థులు సైన్స్‌ను చదవడానికి, ఆ రంగం పట్ల ఆసక్తిని పెంచుకోవడానికి ఈ రోజును జరుపుకుంటారు. ఏటా ఒక్కో థీమ్‌తో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుతుంటారు. 2025వ సంవత్సరంలో "వికసిత్ భారత్ కోసం సైన్స్, ఇన్నోవేషన్‌లో గ్లోబల్ లీడర్‌షిప్ కోసం భారతీయ యువతకు సాధికారత" థీమ్‌తో ఈ జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నారు. రామన్ ఎఫెక్ట్' లేదా 'రామన్ స్కాటరింగ్' ప్రకారం.. ఒక కాంతి పుంజం పారదర్శక పదార్థం గుండా వెళ్ళినప్పుడు.. అది చెల్లాచెదురుగా వెళ్లి.. ఆ పదార్థం యొక్క పరమాణు నిర్మాణం గురించి సమాచారాన్ని వెల్లడిస్తుంది. ఈ ఆవిష్కరణ సి.వి. రామన్ భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని గెలుచుకోవడానికి దారితీసింది. ఈ ఆవిష్కరణ తర్వాత భారత ప్రభుత్వం సి.వి రామన్‌ను దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో సత్కరించింది. ప్రతి సంవత్సరం ఈ ఆవిష్కరణ వార్షికోత్సవం నాడు.. భారత ప్రభుత్వం శాస్త్ర రంగానికి గణనీయమైన కృషి చేసే శాస్త్రవేత్తలకు బహుమతులు అందజేస్తుంది. జాతీయ శాస్త్ర దినోత్సవ వేడుకలు, శాస్త్ర సాంకేతిక రంగంలో రామన్ ముఖ్యమైన ఆవిష్కరణలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. మానవ సంక్షేమం కోసం సైన్స్ ప్రాముఖ్యతను గుర్తించే రోజుగా ఉండటమే కాకుండా, ఈ రోజు కొత్త సాంకేతిక పరిజ్ఞానాల అమలు, సైన్స్ అభివృద్ధికి సంబంధించిన అంశాలను చర్చించడానికి చొరవ తీసుకుంటారు. భౌతికశాస్త్రంలో రామన్ చేసిన అపారమైన సేవలకు గుర్తుగా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినంగా ప్రభుత్వం ప్రకటించింది. తెలివైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్న రామన్ తన 12వ ఏట మెట్రిక్యులేషన్ పూర్తి చేసి ఫిజిక్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించాడు. ఆ తర్వాత మద్రాస్ యూనివర్సిటీ నుంచి ఫిజిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసి ఆ సబ్జెక్టులో గోల్డ్ మెడల్ సాధించిన తొలి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. ఆ తర్వాత ప్రముఖ శాస్త్రవేత్తగా ఎదిగారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్, ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, అప్సర్,వెంకటేష్, సంజన, రజిత, మంజుల ,శ్రీజ, స్రవంతి, సౌజన్య,కవిత, సాయి హర్ష, నిహారిక మమత అనూష తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆహార భద్రత చట్టం అమలులో ఉన్న పథకాల పరిశీలన

### జాతీయ ఆహార భద్రత చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి

### తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



ఎల్బీనగర్ 28 ఫిబ్రవరితెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు ఆనంద్, శారద, భారతి, జ్యోతి శనివారం రంగారెడ్డి జిల్లా లోని సరూర్ నగర్, హయత్‌నగర్ మండలాలలో క్షేత్ర స్థాయి పర్యటన నిర్వహించారు. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ అమలులో ఉన్న పథకాలపై పరిశీలన చేసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆహార భద్రతా చట్టం పకడ్బందీగా అమలు చేయాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యమని అన్నారు. పేదల సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా అధికారులు బాధ్యతతో పని చేయాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, బరువు తక్కువ పిల్లలు, గర్భిణులు, బాలింతలకు కోడిగుడ్లు మరియు పోషకాహారం తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు. స్టాక్, అమ్మకాల రిజిస్టర్లు, కేటాయింపు ఉత్తర్వులు, ఈ-పోస్ లావాదేవీలను పరిశీలించి, బియ్యం సకాలంలో అందుతున్నాయా అనే అంశంపై వివరాలు తెలుసుకున్నారు.ఐసిడిఎస్, పీఎం పోషణ పథకాల అమలు, ప్రసూతి ప్రయోజన పథకం, ఎన్ఎఫ్ఎస్ఏ కింద అర్హత కుటుంబాల గుర్తింపు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, సామాజిక తనిఖీలు, విజిలెన్స్ కమిటీల పనితీరు, గోదాముల పరిస్థితి తదితర అంశాలపై చర్చించారు.నాణ్యమైన ఆహార ధాన్యాలు పారదర్శకంగా, సకాలంలో లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 28



జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో శనివారం రోజున శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం పండితులు కల్యాణాచార్యులు రామకృష్ణచార్యులు, కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి తులాభారం నిర్వహించారు. గ్రామ ప్రజల సౌజన్యంతో భక్తులందరికీ మహా అన్నదానం నిర్వహించారు. స్వామివారి కళ్యాణోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో సేవలు అందించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీవల్లి సేవా సమితి 15 మంది సభ్యులు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో నిరటి సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మల్లారెడ్డి, రఘునాథ్, వేణు, శ్రీనివాస్, చిన్న లింబాద్రిగౌడ్, లక్ష్మయ్య, వార్డు సభ్యులు, నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ పీ ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్సీ లో స్వపరిపాలన దినోత్సవం

**తరగతి గదులను పాఠశాలను పరిశీలిస్తూ తనిఖీలు చేసిన విద్యార్థి ఉపాధ్యాయులు**

**తరగతి గదులే దేశ భవిష్యత్తుకు పునాదులు**

**తరగతి గది దేశ ప్రగతినీ కీర్తిని నిర్ణయిస్తుంది**

**ఎస్ పీ ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్సీప్రిన్సిపల్ వాసా శ్రావణ్ కుమార్**





దేవరకొండ ఫిబ్రవరి 28 వార్త మిర్రర్:::తరగతి గదులే దేశ భవిష్యత్తుకు పునాదులు అని నేటి విద్యార్థులే రేపటి నాయకులు శాస్త్రవేత్తలు పౌరులుగా ఎదుగుతారని ప్రిన్సిపల్ వాసా శ్రావణ్ కుమార్ అన్నారూ. దేవరకొండ పట్టణంలో స్థానిక ఎస్ పీ ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్సీ లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోనీ ఐదవ తరగతి చెందిన విద్యార్థులు కే.ప్రత్యూష్ వైస్ ప్రిన్సిపల్ గా, ఎన్.హర్షవర్ధన్ కరస్పాండెంట్ గా ఎస్. మణిదీప్ రెడ్డి కలెక్టర్ గా, శుశివనకరని ప్రిన్సిపల్ గా ఎన్. లోహిత్ డిప్యూటీ డి ఈ ఓ గా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. అదేవిధంగా 9వ తరగతి చెందిన విద్యార్థులు పి.శుభశ్రీ పార్లమెంట్ సభ్యులుగా ఎం.శ్రీజ వైస్ ప్రిన్సిపాల్ గా ఆర్ వాసవి డిఈఓ గా జే.స్పందన ఎడ్యుకేషన్ మినిస్టర్ గా కలెక్టర్ గా హర్షిత హోమ్ మినిస్టర్ గా వీక్షిత ముఖ్యమంత్రిగా గాయత్రి ఎమ్మెల్యేగా ఐశ్వర్య గవర్నర్గా రిత్విక్ తేజ ప్రధానమంత్రిగా రేపాక పౌల్ ప్రిన్సిపాల్ గా లు సందర్శించి తరగతి గదులను పాఠశాలను పరిశీలిస్తూ తనిఖీలు చేయడం అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో జరిగిన స్వపరిపాలన దినోత్సవం ఈరోజు ప్రత్యేకంగా నిలిచిందని వారన్నారు. నాణ్యమైన విద్య సమగ్ర అభివృద్ధి సాంకేతిక నైపుణ్యాల ద్వారా తరగతి గది దేశ ప్రగతినీ కీర్తిని నిర్ణయిస్తుందన్నారు. అంతేకాకుండా ఈరోజు అలరించిన విద్యార్థులు రేపటి నాయకులు శాస్త్రవేత్తలుగా ఎదిగి అవసరమైన విజ్ఞానం నైతిక విలువలు విమర్శత్మక ఆలోచనను ఇక్కడ నేర్చుకుంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ స్కూల్ లో ఘనంగా సైన్స్ డే...





మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ అయ్యప్ప సొసైటీలోని సంతోష్ రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్‌లో శనివారం సర్ సి.వి. రామన్ ఆవిష్కరణకు గుర్తుగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చైర్మన్ ఎస్. సంతోష్ రెడ్డి, ప్రిన్సిపాల్ సిహెచ్. జనకమ్మ రెడ్డి విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్టులను తిలకించారు. విద్యార్థులు తమ నమూనాల పనితీరును వివరించిన తీరును ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆసక్తిగా వీక్షించి వారిని అభినందించారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకుని, భవిష్యత్తులో మరిన్ని అద్భుత ఆవిష్కరణలతో పాఠశాలకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## విధ్యా కమీషన్ రిపోర్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం

### ఉపాధ్యాయులకు వేతనాలు ఎక్కువ అనే పదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము

### ఉపాధ్యాయులకు ఇచ్చే వేతనం దేశ భవిష్యత్తు కు పెట్టుబడి

### టిఎస్ యూటిఎఫ్ఉప్పునుంతల మండల అధ్యక్షులు మీసాల మల్లికార్జున్



అచ్చంపేట ఫిబ్రవరి 28 వార్త మిర్రర్::నిన్న విద్యా కమిషన్ రాష్ట్ర ప్రభుత్వంకు అందించిన ఎడ్యుకేషన్ పాలసీ పర్ తెలంగాణ, 2026 సుదీర్ఘ రిపోర్టులో ఉపాధ్యాయులకు వేతనాలు మార్కెట్ ప్రమాణాలతో పోలిస్తే ఎక్కువగా ఉన్నాయి అనే వ్యాఖ్యానం పూర్తిగా అనుచితమైనది మరియు వాస్తవాలకు విరుద్ధమైనవి అని టీఎస్ యూ టి ఎఫ్ నాయకుడు మీసాల మల్లికార్జున్ ఖండించడం జరిగింది ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే వ్యక్తులు. భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే బాధ్యత వారి భుజాలపై ఉంటుంది. అలాంటి మహత్తర సేవ చేస్తున్న ఉపాధ్యాయుల జీతాలను "ఎక్కువ" గా పేర్కొనడం వారి కృషిని తక్కువ చేసి చూపించే ప్రయత్నమే అవుతుంది.జీతాలు అనేవి సాధారణంగా ధరల పెరుగుదల (ద్రవ్యోల్బణం)కు అనుగుణంగా సవరించబడతాయి. నిత్యావసర వస్తువుల ధరలు, ఇంధన వ్యయం, గృహ వసతి ఖర్చులు వంటి అంశాలు పెరుగుతున్నప్పుడు ఉద్యోగుల జీవన వ్యయం కూడా పెరుగుతుంది. అందువల్ల జీతాల్లో సవరణలు చేయడం సహజమైన పరిపాలనా ప్రక్రియ.ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయుల జీతాలను "అత్యధికం"గా పేర్కొంటూ రిపోర్ట్ లో పెట్టడం సముచితం కాదు. ఇది వారి వాస్తవ పరిస్థితులను, బాధ్యతలను, అర్హతలను పరిగణనలోకి తీసుకోని వ్యాఖ్యగా భావించవచ్చు.. వారు మార్కెట్ ప్రమాణాలను అని భావించిన పాఠశాలలు చెల్లించాల్సిన భత్యాలు తక్కువ చెల్లిస్తూ చేస్తున్న అన్యాయం గురించి మాట్లాడితే బాగుండేది.

### ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పేవారే కాదు; భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దే బాధ్యతను నిర్వహిస్తున్నారు.

నాణ్యమైన విద్య ఇవ్వాలంటే ముందుగా ఉపాధ్యాయ వృత్తిని ఆకర్షణీయంగా, గౌరవప్రదంగా మార్చాలి. సరైన వేతనం ఇవ్వడం అనేది ఖర్చు కాదు అది దేశ భవిష్యత్తులో పెట్టుబడి.సరైన మరియు గౌరవప్రదమైన జీతభత్యాలు ఉన్నప్పుడే నిష్ణాతులు, ప్రతిభావంతులు, తెలివైన యువత ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందివృత్తి స్థిరత్వం, ఆర్థిక భద్రత, సామాజిక గౌరవం ఈ మూడు అంశాలు కలిసే ఒక మంచి ఉపాధ్యాయ వ్యవస్థ ఏర్పడుతుంది. తక్కువ వేతనం, అధిక బాధ్యతలు ఉన్న వృత్తిని ప్రతిభావంతులు ఎంచుకోవడానికి ఆసక్తి చూపరు. ఫలితంగా విద్యా రంగంలో నాణ్యత తగ్గే ప్రమాదం ఉంటుంది.ఉపాధ్యాయులకు పదోన్నతులు సీనియారిటీ ద్వారా కాకుండా పారామీటర్ల ద్వారా అనడం అర్ధరహితం.....అవగాహన రాహిత్యం.... సర్వీస్ రూల్స్ కు పూర్తి గా వ్యతిరేకం.దాదాపు నియామకం అయిన కేడర్ లోనో లేక దాదాపు రెండు దశాబ్దాలు (సుమారు 20 సం రాలకు కూడా రాని పదోన్నతి )సర్వీస్ చేస్తే కానీ పదోన్నతి రాని ఉపాధ్యాయులకు పదోన్నతి సీనియారిటీ కాకుండా పారామీటర్ ల ఆధారంగా పదోన్నతి అనేదానిని ఉపాధ్యాయ లోకం వ్యతిరేకిస్తుంది.

### హెడ్ మాస్టార్ పోస్టులకు 50% నియామకం ద్వార నీయమించడాన్ని కూడా వ్యతిరేకిస్తున్నాం

అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులకు ఒక పాఠశాలను సమర్థవంతంగా నడపగలరు అందుకే ప్రస్తుతం ఉన్న సర్వీస్ రూల్స్ ప్రకారం ప్రధానోపాధ్యాయుల పోస్టులనుకేవలం పదోన్నతి ద్వారా మాత్రమే భర్తీ చేస్తున్నారు.. అలాగే కొనసాగించడం సమంజసం.. కొనసాగించాలని కోరుతున్నాము. ఏం, ప్రిన్సిపాల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తదితర పోస్టులు కు అనుభవం వలన ఇచ్చే పదోన్నతులు వ్యతిరేకిస్తున్నామన్నారు .

### ఉపాధ్యాయుల అర్హతల నిర్ణయ అధికారం ఎన్ సీ టీ ఈ కి ఉంది దానిని ఎలా మార్పు చేస్తారు...?

ఉపాధ్యాయుల అర్హతలకు సంబంధించి ఎన్సీ టిఈ అనేది భారత ప్రభుత్వం స్థాపించిన జాతీయ స్థాయి విద్యా శిక్షణ సంస్థ సూచించిన విధంగా ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులు కలిగి ఉన్నారు.. తదుపరి నియామకం కూడా వాటి ఆధారంగానే జరగాలని డిమాండ్ చేసారు .టీచర్స్ కు జీతాలు ఎక్కువున్నాయని అనవసరంగా దుష్ప్రచారం చేయడం తగదని టీ ఎస్ యూ టీ ఎఫ్ ఉప్పునుంతల మండలం అధ్యక్షులు మీసాల మల్లికార్జున్ ఖండించాడు సీఎస్ స్వీపర్లకు 2 లక్షల జీతం ఉందంటాడు మరి స్వీపర్ తో పోలిస్తే ఇప్పటికి రిటైర్డ్ అయిన ఏ ఎస్ జీ టీ రెండు లక్షల జీతం అయిన తీసుకున్నట్లు నిరూపిస్తారా అయిన సమయానికి పి ఆర్ సి డీఏ లు ఇవ్వరు మన పక్క రాష్ట్రము తో పోలిస్తే మన రాష్ట్రము లో జీతాలు ఎలా ఉన్నాయో గమనించగలరు భారత దేశంలో వివిధ రాష్ట్రాలలో ఉపాధ్యాయులకు ఇచ్చే జీతాలను లెక్కిస్తే తెలంగాణ రాష్ట్రం 11 వ స్థానంలో ఉందనే విషయం అందరికీ తెలిసిందే

## మాదాపూర్ పోలీస్ సిబ్బందికి ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు...



మాదాపూర్ వార్త మిర్రర్ : శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమించే మాదాపూర్ పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మాదాపూర్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ తెలిపారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ ఆసుపత్రి వారి సౌజన్యంతో సిబ్బందికి ప్రత్యేక ఆరోగ్య పరీక్షా శిబిరాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ నవీన్ రెడ్డి నేతృత్వంలోని వైద్య బృందం ఈ శిబిరంలో పాల్గొని సిబ్బందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సూత్రాలను వివరించారు. ఈ శిబిరంలో భాగంగా సిబ్బందికి రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, షుగర్, రక్తపోటు, కిడ్నీ పనితీరును తెలిపే క్రియాటినిన్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారని పేర్కొన్నారు. పరీక్షల అనంతరం కిడ్నీ సంబంధిత వ్యాధుల నివారణపై నిర్వహించిన అవగాహన సదస్సులో డాక్టర్ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. రక్తంలో క్రియాటినిన్, సీరమ్ స్థాయిల ప్రాముఖ్యతను వివరించారు. కిడ్నీల ఆరోగ్యానికి ప్రతిరోజూ తగినంత నీరు త్రాగాలని, ఆహారంలో ఉప్పు వినియోగాన్ని గణనీయంగా తగ్గించాలని సూచించారు ముఖ్యంగా రక్తంలో చక్కెర స్థాయిలను ఎప్పటికప్పుడు నియంత్రించుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను దూరం పెట్టవచ్చని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.



## శిల్పారామం లో ఖాదీ మేళ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు...

మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో ఖాదీ మేళ 2026 సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం భరతనాట్యం మరియు ఆంధ్రనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. చెన్నై నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి కుమారి పూర్ణిమ తన ప్రదర్శనలో "ఆవిర్భావ – ది మానిఫెస్టాటిన్ అఫ్ ఎల్లమ్మ " అంశాన్ని ప్రదర్శించి మెప్పించారు. శ్రీమతి రేఖ గరిష్యకృతి శిష్య బృందం ఆంధ్ర నాట్య ప్రదర్శనలో కుంభహారతి, అలరింపు, వినాయక కౌతం, శాంతి సహిత, నృత్యతి నృత్యతి, సామగాన ప్రియే,మంగళాలయ, తిల్లాన అంశాలను యాష్మిత, మోక్షిత, సాన్విక, శోభా, సాయి అనన్య రెడ్డి, రాధాకృష్ణ, సమంత, ప్రణతి, షణ్ముఖ, ఉజ్వల, సాన్విక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## మెగా వైద్య శిబిరం మరియు క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ను ప్రారంభించిన కమిషనర్ సృజన.



మియాపూర్ వార్త మిర్రర్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరినగర్ కాలనీ లో దివ్య శ్రీ శక్తి అపార్టుమెంట్స్ లో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ మరియు నారెడకో తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం మరియు క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ను సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన ఐఏఎస్ , మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు , ఉప్పలపాటి శ్రీకాంత్ ల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పీ ఏ సీ చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ మరియు నారెడకో తెలంగాణ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం మరియు క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ను ఏర్పాటు చేయడం చాలా అభినదనియం అని, ఇక్కడి పరిసర ప్రాంత పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని రోజువారి జీవనశైలిలో ప్రజలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, దీనిని నివారించేందుకు గత ఆరు నెలలుగా నిరంతరంగా హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. క్యాన్సర్ ను ప్రారంభ దశలోనే గుర్తించి, చికిత్స చేస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయి అని, కావున ప్రతి ఒక్కరు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించుకోవాలని, ఎటువంటి లక్షణాలు లేనప్పుడే క్యాన్సర్ కణాలను లేదా ముందుగా క్యాన్సర్‌గా మారే అవకాశం ఉన్న కణజాలాన్ని (ప్రీ–కాన్సర్స్ ) ముందుగానే గుర్తించడానికి స్క్రీనింగ్ పరీక్షలు సహాయపడతాయి. ఇది వ్యాధి ప్రారంభ దశలోనే చికిత్సను సులభతరం చేసిప్రాణాపాయాన్ని తగ్గిస్తుంది తెలియజేశారు . రొమ్ము (మామోగ్రఫీ)గర్భాశయ (పాప్ స్మెర్)పెద్దప్రేగు (కొలనోస్కోపీ) క్యాన్సర్లకు ఇవి బాగా ఉపయోగపడతాయి అని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా క్యాన్సర్ స్క్రిమింగ్ పరీక్షలు చేసుకోవాలని ఎంతో ఉపయోగపడుతుంది అని, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అని పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియజేశారు . ఉచిత మెగా వైద్య శిబిరం లో భాగంగా.జనరల్ మెడిసిన్ సంబంధించిన వైద్యులు ,స్త్రీల వైద్యులు , చిన్న పిల్లల వైద్యులు,ఎముకలకు సంబంధించిన వైద్యులు, చర్మ వైద్యులు, నేత్ర వైద్యులు, న్యూ రాలజిస్ట్,ఈ ఎన్ టీ , వైద్యులు పాల్గొని ఉచిత వైద్య పరీక్షలతో పాటు మందులు కూడా ఉచితంగా అందించడం అభినందనీయం అని,పీ ఏ సీ చైర్మన్ గాంధీ డాక్టర్లను శాలువతో సన్మానించడం జరిగినది. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో 18 రకాల రక్త పరీక్షలు, బీపీ, షుగర్,గైనకలజీ,ఆర్థో,ఈసీజీ , ఈ ఎన్ టీ దంత పరీక్షలు, కంటి పరీక్షలు, ఎక్సరే అర్హులైన వారికి ఉచిత కళ్ళజోడులు, ఉచిత మందులు పంపిణీ వంటి మొదలగు సేవలు ఒకే చోట ఏర్పాటు చేయడం జరిగినది అని ,పేద ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవడం చాలా అభినందనియమని ఆరోగ్యం వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో సామాజిక దృక్పథంలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించడం అభినందనీయమని ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం చాల గొప్ప విషయం అని, పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని వారు కొనియాడారు. పేద ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అని పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియశారు .మానవతా దృక్పతం తో ఉచితంగా మందులు పంపిణి చేసి పేదల వద్దకు నాణ్యమైన వైద్యాన్ని అందించడం ప్రభుత్వ లక్ష్యం అని ,ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యము పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని పీ ఏ సీ చైర్మన్ తెలియజేసారు. ఈ ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినదించడం జరిగినది. ప్రతి ఒక్కరు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని అంతే కాకుండా సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు.ఈకార్యక్రమంలో నారెడకో తెలంగాణ ప్రెసిడెంట్ మేకా విజయ్ సాయి, ట్రెజరర్ వెంకటేశ్వర రావు, ఠాగూర్, నారెడకో వెస్ట్ జోన్ జనరల్ సెక్రటరీ కేవ్ ప్రసాద్ రావు మరియు అపార్ట్మెంట్ వాసులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జే.కే.యం.ఆర్ ఫౌండేషన్ వారి స్కాలర్షిప్ చెక్కులను అందజేసిన శ్రీరాములు అందెల



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 : మహేశ్వరం నియోజకవర్గం, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్‌పేట్ మరియు బాలాపూర్ డివిజన్‌లలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలలో 20242025 విద్యాసంవత్సరానికి గాను పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ సహకారంతో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం బిజెపి కార్యాలయంలో నిర్వహించినటువంటి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు హాజరై ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్షిప్ చెక్కులు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద మరియు మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం అత్యంత అవసరమని విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి ఆర్థికంగా అండగా నిలుస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి సేవలు అభినందనీయమైనవి అని....ఈ విధమైన కార్యక్రమాలు విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతాయి అని పేర్కొన్నారు. అలాగే, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదివి సమాజానికి సేవ చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా ప్రతిభావంతులైన విద్యార్థులకు అన్ని విధాలుగా సహకారం అందించేందుకు కృషి కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రావుల మల్లేష్ బిజెపి సీనియర్ నాయకులు నవారు శ్రీనివాస్ రెడ్డి, రేసు నరసింహారెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, బిజెపి ఉపాధ్యక్షులు సైదులు, కార్యదర్శి ప్రవీణ్ గౌడ్, బిజెపి నాయకులు మల్లేష్, ఆంజనేయులు యాదవ్, బీజేవైఎం నాయకులు సతీష్ నందా, శివ ముదిరాజ్ పాల్గొన్నారు.

# ట్రినిటీ విద్యాసంస్థ ఆధ్వర్యంలో సైన్స్ డే





వార్త మిరర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 28

ప్రపంచ అత్యుత్తమ పురస్కారమైన నోబుల్ బహుమతిని 1930లో గ్రహించిన సర్ సి.వి.రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ 1928 ఫిబ్రవరి 28న ఆవిష్కరించిన దానికి గాను మనదేశంలో జాతీయ సైన్స్ దినముగా జరుపుకుంటున్నాము. ఈ సందర్భంగా మన ప్రఖ్యాత చౌటుప్పల్ మున్సిపాలిటీ లో ట్రినిటీ విద్యాసంస్థ నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాధికారి గురువారావు ,తెలంగాణ మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని బాలబాలికలు ప్రదర్శించిన పరికరాలను ఏఐ ఆవిష్కరాలలో తిలకించి వాటి ప్రాముఖ్యతలను తెలుసుకుంటూ, భావి భారత శాస్త్రవేత్తలను అడిగి మన పంటలను విదేశీ పంటలను మన పొలాలలో అతి తక్కువ ఖర్చుతో ప్రకృతికి అనుకూలంగా మలుచుకొని ఫోన్లో నిక్షిప్తమైన యాప్ తో భూసారవంతము అవసరమైన ఖనిజాలు పోషకాలు ఏ సమయానికి ఏవి అవసరమో కనుగొంటూ వాటిని అమర్చిన పరికరాలతో సమయానుకూలంగా పంటకు ఎలా అందించాలో ప్రత్యక్షంగా యాప్ లో చూపించిన బాల బాలికలను అభినందిస్తూ ,రోడ్ సేఫ్టీ లో ఎయి పరికరాలు వాహన చోదకులు లేకుండానే వాహనాలను నిక్షిప్తపరిచిన గమ్యస్థానానికి చేరుకోవడం, రెండు రోబోలతో ఫుట్ బాల్ ఆడుకోవడం హైవే పై ప్రయాణిస్తున్న వాహనాల స్పీడ్ సేఫ్టీ ప్రికాషన్స్ లో భాగంగా హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం,వాటిని గుర్తించి హెచ్చరించడం లాంటి పరికరాలను ఐఐటీ విద్యార్థులతో పోటీపడి తయారు చేయడాన్ని చూసి ఆశ్చర్య పోయారు. ఈ ప్రదర్శనలో సైన్స్ కి సంబంధించిన వివిధ ఎక్స్పరిమెంట్లో ,చంద్రయాన్ లాంటి అంతరిక్ష ప్రయోగ పరికరాల ప్రదర్శన అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి ఇలాంటి ప్రదర్శనలు ముఖ్యంగా ఎయి విద్యా బోధన ప్రదర్శనలు ట్రినిటీవిద్యాసంస్థలే నిర్వహించడం ,ఈ పాఠశాల నా పరిధిలో ఉండడాన్ని గర్వంగా భావిస్తున్నాను, అని ఇలాగే అన్ని పాఠశాలలు నిర్వహించాలని సూచించారు. మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ మాట్లాడుతూ పుర ప్రముఖులు ఇతర పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయనీలు ఇతర పాఠశాల విద్యార్థిని విద్యార్థులు కూడా ఆహ్వానించి ఉంటే ట్రినిటీ విద్యార్థుల ప్రతిభా పట్టణంలో తెలిసేది అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల సంస్థల ప్రిన్సిపల్ కమ్ డైరెక్టర్ డాక్టర్. ఉజ్జయిని మంజుల అధ్యక్షత వహిస్తూ, మాలిక్ ,సంధ్యారాణి,శ్రీ వాణి ,నీరజ ,లక్ష్మీ ప్రియ, మౌనిక, ప్రత్యూష ఎయి బోధకురాలు నందిని, లక్ష్మణ్ జ్ అరుణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని చైర్మన్ అభినందనలతో ముగించారు.




## ఘనంగా సైన్స్ డే...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి లోని గుల్మోహర్ పార్క్ కాలనీ రావూస్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ పొల్సాని ప్రభాకరరావు ప్రతి సంవత్సరం సైన్స్ ఫెయిర్ నిర్వహణకు విశేషంగా సహకరిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు రూపొందించిన వినూత్న ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి. శాస్త్రీయ ఆలోచన, సాంకేతిక నైపుణ్యం మరియు సామాజిక బాధ్యతను ప్రతిబింబించే విధంగా ప్రాజెక్టులను రూపొందించారు. సుమారు 100 ప్రాజెక్టు లతో భారీగా ఈ ప్రదర్శన జరిగింది. విద్యార్థుల ప్రతిభను యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించారు.ప్రదర్శించిన ప్రాజెక్టులలో అంధులకు సహాయపడే స్మార్ట్ బ్లైండ్ స్టిక్, అరడునో ఉనో ఆధారంగా రూపొందించిన రోబోటిక్ ఆర్మ్, అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోరేందుకు ఉపయోగపడే స్మార్ట్ ఎమర్జెన్సీ ఎస్ ఓ ఎస్ అలారం పరికరం, అలాగే రక్తగ్రూప్ నిర్ధారణ ప్రాజెక్ట్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.



## అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న 2900 మంది.....

చందానగర్ వార్త మిర్రర్ :

హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం హుడా కాలనీ లో నిర్వహిస్తున్న అన్న ప్రసాద భోజన కార్యక్రమం 173 పూర్తి చేసుకుంది. 173వ శనివారం అన్మదాన కార్యక్రమంలో సుమారు 2900 వేల మంది పాల్గొన్నారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం చేపడుతున్న అన్నదానం కార్యక్రమం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. నిత్యం పనులు చేసుకుంటూ జీవనం గడిపే తమకు ప్రతి వారం ఉచిత భోజనం అందజేయడం పట్ల హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ కు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.